ఆ ఫ్యాక్టరీ పర్సనల్ మేనేజర్ యొక్క ఏర్ కండిషన్డ్ గదిలో నుండి బయటకొచ్చి—

మెట్ల పైనుండి బూట్లు టక్....టక్....టక్....టక్—

బాగా మాసిపోయి ఉన్నాయి బూట్లు.

బూట్లపైనున్న పాంట్ బాగా అరిగిపోయి... దారాలు బయటకు తేలి, నలిగిపోయిన కాగితంలా చురుకుదనం కోల్పోయి...పైన టక్ చేసిన బెల్ట్ కూడా పాలిష్ లేక నిస్తేజంగా... చొక్కా తడిచిన కాగితంలా నునుపుదనం కోల్పోయి, ముఖం... కొద్దిగా పెరిగిన గడ్డంతో, చురుగ్గా అగ్నిగోళాల్లా ఉన్న కళ్ళతో కసి నింపిన చూపులతో...మెదడులో మంటలంటుకున్న పెట్రోల్ టాంకర్‌లా తగలబడుతున్న ఆలోచనలతో—

చేతిలో ఫైల్....నలిగిపోతున్న ఫైల్. ఫైల్‌లో నలిగిపోతున్న సర్టిఫికేట్లు.

బి.టెక్ - మెకానికల్ తొంభై రెండు శాతం మార్కులతో డిస్టింక్షన్‌లో పాసై.

గోల్డ్ మెడల్—

కాన్వొకేషన్‌లో గవర్నర్ నుంచి బంగారు పతకాన్ని అందుకుంటున్నప్పుడు చప్పట్లు....ఆకాశం దద్దరిల్లేలా చప్పట్లు.

యూనివర్సిటీ ప్రాంగణం నుంచి బయటకొస్తూంటే

బాణంలా దూసుకుపోయే ఆశలు .. పెద్ద ఫ్యాక్టరీలో ఉద్యోగం ...ఫర్నిష్డ్ క్వార్టర్.. కంపెనీ వెహికిల్ విత్ ఆల్ పెర్క్స్...తన క్రింద ఎందరో లేబర్. టెక్నీషియన్స్....ఏర్ కండిషన్డ్ ఆఫీస్. ఫైళ్ళపై సంతకాలు....ఎదురుగా లేడీ స్టెనో.

ప్చ్—

కల చెదిరిపోయింది.

శిథిలాలు .. ఒట్టి శిథిలావశేషాలు మిగుల్తున్నాయి.

వాస్తవంగా ఉద్యోగ రంగంలోకి దిగేక....

డోన్ట్ కేర్ యువర్ గోల్డ్ మెడల్ ... కీప్ యువర్ డిస్టింక్షన్ విత్ యు రన్....రన్ ఎవే... రన్ ఔట్.

గో అప్.

కమ్ డౌన్.

మెట్లు....మెట్లు ... మెట్లు

ఎక్కు మెట్లు

దిగు మెట్లు-కాని ఉద్యోగం లేదు.

ఉద్యోగం రాదు

ఉద్యోగం వచ్చే సూచన ఏ మాత్రం లేదు.

రోడ్లపై కాళ్ళు... కాళ్ళలో బూట్లు....బూట్లతో హృదయం ....హృదయం నిండా కన్నీళ్ళు....

కన్నీళ్ళ నిండా ఆకలి .. ఆకలి .. ఆకలి.

ఆకలిలో జీవితం తగలబడిపోతోంది.

ఆకలిలో బంగారు పతకం తగలబడిపోయింది.

ఆకలిలో డిస్టింక్షన్ తగలబడి బూడిదై పోయింది.

రాత్రులకు రాత్రులు-కళ్ళనిండా ఆలోచనలతో మెదడు నిండా మందే స్తబ్దతతో నిద్ర తడుమబడ్డ పక్షిలా దేహం నుండి ఎగిరిపోయి.

ఎన్ని నిద్రలేని-నిద్ర రాని రాత్రులో

ఐనా ప్రయత్నం మానవద్దు-ధైర్యం వీడవద్దు. పోరాటం విరమించవద్దు.

పునరుత్సాహాన్ని పుంజుకుని. పంజా విప్పబోతూన్న ఆకలిని బుజ్జగించి పడుకోబెట్టి

మళ్ళీ రోడ్డుపైకి....ఫ్యాక్టరీల్లోకి. మేనేజర్ల వెన్నెల గుహల్లోకి....నాగరికత పులిమిన వెకిలినవ్వుల అడవుల్లోకి. ముద్దు




రామాచంద్రమౌళి

1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన రచన

సంజాయిషీల్లోకి. సమాధానాలోకి సానుభూతిని కురిపిస్తూ నాజూకైన పెదవులు చెప్పే "నో"ల లోకి. "సారీ"ల్లోకి—

ఎండలు గడుస్తున్నాయి.

శిశిరాలు గడుస్తున్నాయి.

ఆకులు రాలుతున్నాయి.

మళ్ళీ ఆకులు మొలుస్తున్నాయి.

చిగుళ్ళు. చిగురిస్తూనే బ్రతకలేక ఊడిపోయి. వాడిపోయి. రాలిపోతూ. వర్షాలు కురుస్తున్నాయి

కళ్ళలో ఎడతెగని వర్షాలు కురుస్తున్నాయి.

గుండెల్లో నిరంతరం వర్షమే.... అశ్రువర్షం.

కాని.... పెదవులపై నవ్వు.

తప్పనిసరైన నవ్వు.... నవ్వుతూనే యంబిపి....ఉద్యోగం కోసం. బుక్కెడు బువ్వకోసం ... అయ్యా ఈ నా ఇంజనీరింగ్ డిగ్రీని కుదువబెట్టుకుని. ఈ నా డిస్టింక్షన్ పొందిన మెదడును తాకట్టు పెట్టుకుని ఈ నా మండే ఆకలిని చల్లార్చేందుకు ఓ పిడికెడు మెతుకులను దానం చెయ్యండయ్యా అని. దీనాతిదీనమైన యాచన.

కాని ఈ దేశంలో ఎవడా నాధుడు నన్ను కుదువబెట్టుకుని నా డిగ్రీకి తగ్గ ఓ వైట్ కాలర్ ఉద్యోగాన్ని ప్రసాదించేవాడు.

వైట్ కాలర్ జాబ్ ...

డిగ్రీ....డిగ్రీకి తగ్గ ఉద్యోగం....హుందాతనం.

లెవెల్ ... లో లెవెల్ ... హై లెవెల్

ఐ టి ఐ....డిప్లొమో హోల్డర్....డిగ్రీ.... మాస్టర్ డిగ్రీ.

లేబర్ .... టెక్నిషియన్... సూపర్ వైజర్. ఇంజనీర్....

ఎవరు ఏ పని చేయాలో నిర్దేశించే అర్హతలు.

అర్హతలు... క్వాలిఫికేషన్స్ ముందుగానే మెదడు నిండా దట్టించి పెట్టే ఓ మిధ్యా ప్రపంచం....డిగ్నిటీ.

ఈ డిగ్నిటీని ...ఈ సాంఘిక దుష్ట హోదాలను కృత్రిమ కల్పిత దురహంకారాలను మనసు నిండా కప్పుకుని

లొంగిపోలేక .. తలెత్తుకుని నడువలేక-కుమిలి....కుమిలి.

అమ్మా....నలిగిపోతున్నాను. ఆకలిలో.కన్నీళ్ళలో. బీదరికపు కోరల్లో వైట్ కాలర్ బురఖాలో....నలిగిపోతున్నాను ...

పారిపోవాలి.... ఈ జనారణ్యం నుండి....ఈ ఫ్యాక్టరీల ప్రాంగణాల్లో నుండి ...

ఎక్కడికి ...ఎక్కడికి ...పారిపోవడమెక్కడికి.... కడుపులో ఆకలిని. అగ్నిని పెట్టుకుని పారిపోవడమెక్కడికి....

బూట్లు....అరిగిపోయిన బూట్లు. నిరుద్యోగియైన ఓ ఇంజనీర్ ని. నిపుణుణ్ణి. మండే ఆకలిని మోస్తున్న బూట్లు. చిరిగిపోబోతున్న బూట్లు. అలసిపోయిన బూట్లు.

ఆగి.....

చిన్న టీకొట్టు ముందాగి.... .

చేతులు జేబులను వెదుకుతున్నాయి.

ఒక జేబు ఖాళీ.... మరో జేబు ఖాళీ....

అక్కడ ఫ్యాక్టరీల్లో ఖాళీల్లేవు....యిక్కడ జేబుల్లో ఖాళీలు తప్పితే ఇంకేమీ లేవు.

కాని టీ తాగాలి ... తప్పదు ...

రెండ్రోజులైంది అన్నం తిని.... శరీరం సోలిపోతోంది.

వెనుక ప్యాకెట్ ను వెతుకుతున్నాయి చేతులు ఆశగా.

అల్యూమినియం బిళ్ళలు ... పెంకుల్లా తాకి.... వేళ్ళు బయటికి పట్టుకొచ్చి— పది...ఇరవై .... ముప్పయ్. అరవై ఐదు—

"ఏక్ చాయ్ దేవ్"

చెక్క బెంచీపై కూలబడ్డాడు.


చాయ్ ఎంత ... ఎనభై పైసలు....కాని....ఉన్న వెన్ని....

## పరిచయం

"సస్పెన్స్ కథల పోటీ" అంటేనే నవ్వొచింది. ఎందుకంటే నిజమైన. వాస్తవమైన జీవితాన్ని ప్రతిబింబించే ప్రతి కథా సస్పెన్స్ కథ కాక తప్పదు.. కారణం మనిషి జీవితమే ఓ నిత్యనూతనమైన సస్పెన్స్ కాబట్టి.

ఈ రకమైన అత్యంత సాధారణమైన. కాని అతి నిజమైన. అధివాస్తవిక సత్యమైన ఓ జీవిత పుట ఈ "చిగురు". దీనికి ఓ బహుమతిని యిచ్చినందుకు "ఆంధ్రజ్యోతి" సంపాదకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఇక వ్యక్తిగతం. నేనొక 36 సంవత్సరాల వయసుగల మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రుడను. ప్రస్తుతం ప్రభుత్వ పాలిటెక్నిక్. వరంగల్ లో ఉపన్యాసకుడిగా పని చేస్తున్నాను. విగా. రచయితగా "జ్యోతి" పాఠకులను సుపరిచితుడనే.



—రామా చంద్రమౌళి

ఎన్నయినా కాని....ముందు ఆకలి....

ఆలోచన వద్దు ...సంఘర్షణ వద్దు....మంటపై నీరు చల్లాల్సి వచ్చినప్పుడు ఆ నీరు ఎలాంటిది. ఎక్కడిది అన్న మీమాంస వద్దు—

ప్రక్కన ఏదో స్కూటర్ గ్యారేజ్ వుంది.

మెకానిక్ స్కూటర్ని రిపేర్ చేస్తున్నాడు దీక్షగా. ఇంజన్ నడుస్తోంది ఓ క్రమబద్ధమైన లయతో.

టక్ ...టక్ ...టక్... టక్టక్....టక్....టక్....టక్—

ప్రక్కన దాని ఓనర్ కూర్చుని శ్రద్ధగా గమనిస్తున్నాడు మెకానిక్ చేస్తున్నదాన్ని.

"లీటర్ కు యిరవై ఆరే ఇస్తోందయ్యా. మొన్న నాజిల్ మార్చావుగదా. తర్వాత కార్బొరేటర్ ఫ్లోట్. వాల్వ్ మార్చావు గదా. బీటింగ్ సౌండ్ మారలేదు. మైలేజ్ పెరగలేదు. ఏంజేస్తావో చూడు."

మెకానిక్ కార్బొరేటర్ క్లీన్ చేసి బిగించి మళ్ళీ కిక్ కొట్టాడు.

టక్....టక్....టక్... టక్....టక్.

ఏం మార్పు లేదు.

మెకానిక్-ఇంజనీర్.

ఏమిటి భేదం?

యంత్రంలో ఫలానా లోపం రాగానే ఫలానా నట్ ను బిగించు. ఫలానా భాగాన్ని వదులుచెయ్. లేక ఫలానాదాన్ని మార్చు. అన్నీ బండగుర్తు విజ్ఞానం కలవాడు మెకానిక్.

అలా కాకుండా ఫలానా యంత్రంలో లోపం ఎందుకొచ్చిందో శాస్త్రీయంగా తెలుసుకుని. దాన్ని పరిహరించాలంటే ఎందుకు ఫలానా నట్ ను బిగించాలో లేక వదులు చేయాలో తెలిసి చేసే సాంకేతిక నిపుణుడు ఇంజనీర్.

దురదృష్టవశాత్తు ఈ దేశంలో మెకానిక్స్ ఎవరూ ఇంజనీర్స్ కారు.

లేక ఇంజనీర్లెవరూ మెకానిక్స్ గా పనిచేయడంలేదు.

మెకానిక్కే ఇంజనీరైతే.

ఇంజనీరే మెకానిక్కయితే

-నో వైట్ కాలర్ .... నో బ్లాక్ కాలర్.... నో కలర్.

మెదడుకో ఓ గేలెక్సీ వెలిగింది.

శరీరం నిండా ఏదో విద్యుత్తు ప్రవహిస్తోంది.

ఉత్సాహం సముద్రంలా పొంగుతోంది-

ప్రక్కనున్న మెకానిక్‌నుద్దేశించి- "సౌండ్ చెప్తోంది గదయ్యా ప్రెషర్ లీకేజ్ ఉంది. పిస్టన్ రింగ్స్ మార్చు మైలేజ్ ఇంప్రూవ్ ఔతుంది ప్రస్తుతం బండికి పికప్‌కూడా లేదుగదా సార్" అన్నాడు కస్టమర్‌తో.

"యూ ఆర్ కరెక్ట్"

"గో వర్ న్యూ పిస్టన్ రింగ్స్"

మెకానిక్ గౌరవ భావంతో చూశాడు అతని వంక.

కాలేజిలో లాబొరెటరీలో.... యంత్రాలతో ప్రయోగాలు. ఫ్యుయల్ ఎకానమీ ట్రయల్స్.... మెకానిజం- రాత్రింబవళ్ళు పడ్డ శ్రమ-

"టీ ఎంత?"

"నలభై పైసలు"

"ఎనభై గదా"

"అన్న చాయ్.... నలభయ్యే సర్"


నలభై పైసలిచ్చి....నడుస్తున్నాడు. తలెత్తుకుని నడుస్తున్నాడు.... ఆకలితో. హృదయం నిండా నిచ్చితమైన నిర్ణయంతో విశ్వాసంతో. దీక్షతో.

* * *

"భారతీయ ఆటో గ్యారేజ్"

-మెకానిక్: ఆర్. మోహన్. బిటెక్ (మెకానికల్)

—దగ్గర.....




ఎన్నో కార్లు....ఎన్నో స్కూటర్లు. మోటార్ సైకిల్స్ ఆస్పత్రిలో రోగుల్లా వాటి నడుమ మాసిన బట్టలతో మట్టి అంటిన నెత్తితో స్పానర్ సెట్‌తో నడుస్తూ వెళ్తున్నాడతను వెంట ఇద్దరుగురు అసిస్టెంట్లతో.

అతని జేబులో లొంగిపోయిన నోట్లున్నాయి.

మూనెవరకలతో. కందెనతో మాసిన అతని ముఖంలో జయించిన నవ్వుంది. ●

తెలుగు పత్రికా ప్రపంచంలో మరే ఇతర పత్రికా నిర్వహించని రీతిలో ప్రప్రథమంగా-ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో - వనిత నిర్వహించిన

**ఎన్నికల సర్వే**

వివరాలు....

ఇది మన రాష్ట్రం శీర్షికలో

**శ్రీకాకుళం జిల్లా**

విశేషాలు

ఇంకా....

**వనిత**

స్త్రీజన మాస పత్రిక

**మే '84 సంచికలో....**

అయస్కాంత శక్తితో కాన్సర్‌వంటి రోగాలను కూడా నయం చేయడం సాధ్యమేనా?

**మాగ్నటో తెరాపీ పై**

జలంధర వ్యాసం

**వనిత - బటర్‌ఫ్లై**

సంయుక్తంగా సమర్పించు

**వంటలపోటీలో**

ఆకర్షణీయమైన

మూడు బహుమతులు

ప్రసిద్ధ రచయిత్రి

**కావిలిపాటి విజయలక్ష్మి**

తొలి రచన అనుభవాలు

సుప్రసిద్ధ రచయిత్రులు డి. కామేశ్వరి (పురోగమనానికి పునాదిరాళ్ళు) ఆరెకపూడి కౌసల్యాదేవి (స్వయంసిద్ధ), రావినూతల సువర్ణా కన్నన్ నశేష నవల: కానుక ముగింపు భాగంతో పాటుగా మీరు మెచ్చే మరెన్నో శీర్షికలతో చెలువడుతున్నది.

విడి ప్రతి రూ. 2-50 సం॥ర చందా: రు. 30-00

వివరాలకు: డాల్టన్ ఏజెన్సీస్, చందమామ బిల్డింగ్స్, వడపళని, మద్రాసు-600 026